27–10–2022,

నేలటూరు, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ముత్తుకూరు మండలం నేలటూరులో ఏపీజెన్‌కో ప్రాజెక్టు మూడో యూనిట్(800 మెగావాట్లు) జాతికి అంకితం చేసిన సీఎం శ్రీ వైయస్.జగన్.

ఫిషింగ్ జట్టీ నిర్మాణానికి శంకుస్ధాపన చేసిన సీఎం శ్రీ వైయస్.జగన్.

కార్యక్రమంలో పాల్గొన్న విద్యుత్, అటవీ పర్యావరణం, సైన్స్ అండ్ టెక్నాలజీ భూగర్భ గనులశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, జలవనరులశాఖ మంత్రి అంబటి రాంబాబు, వ్యవసాయ, సహకార మార్కెటింగ్ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, పలువులు ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు ఇతర ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు.

=================================================================
============================================

27–10–2022,

నేలటూరు, శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా ముత్తుకూరు మండలం నేలటూరులో ఏపీజెన్‌కో ప్రాజెక్టు మూడో యూనిట్(800 మెగావాట్లు) జాతికి అంకితం చేసిన సీఎం శ్రీ వైయస్.జగన్.

ఫిషింగ్ జట్టీ నిర్మాణానికి శంకుస్ధాపన చేసిన సీఎం శ్రీ వైయస్.జగన్.

అనంతరం ప్రజలనుద్దేశించి బహిరంగసభలో ప్రసంగించిన ముఖ్యమంత్రి.

ఈ సందర్భంగా సీఎం శ్రీ వైయస్.జగన్ ఏమన్నారంటే....

దేవుడి దయతో ఈరోజు కొన్ని మంచి కార్యక్రమాలు ప్రారంభించడం, కొన్నింటికి శంకుస్థాపనలు చేయడం జరిగింది.

రాష్ట్ర విద్యుత్ రంగంలో మరో ముందడుగు....

ఈరోజు రాష్ట్ర విద్యుత్ ఉత్పత్తి రంగంలో మరో ముందడుగు వేస్తున్నాం. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో సూపర్ క్రిటికల్ టెక్నాలజీతో ఏపీ జెన్‌కో స్వయంగా నిర్మించిన శ్రీదామోదరం సంజీవయ్య థర్మల్ పవర్ స్టేషన్‌లో 800 మెగావాట్ల ప్లాంటును ఈ రోజు మీ సమక్షంలో జాతికి అంకితం చేస్తున్నాం.

ప్రియతమ నేత వైయస్సార్ హయాంలో...

ఈ థర్మల్ పవర్ స్టేషన్‌కు ఆనాడు ఉమ్మడి రాష్ట్రంలో మన దివంగత నేత, ప్రియతమ నాయకుడు రాజశేఖరరెడ్డి గారు(నాన్నగారు) 2008లో శంకుస్థాపన చేశారు. ఈ థర్మల్ పవర్ స్టేషన్‌కు మన రాష్ట్ర తొలిదళిత ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య పేరు పెట్టుకున్నాం. దేశంలో తొలిసారి ప్రభుత్వం రంగంలో సూపర్ క్రిటికల్ థర్మల్ పవర్‌స్టేషన్ నిర్మాణానికి మహానేత రాజశేఖరరెడ్డి గారు శ్రీకారం చుట్టారు. ఆయన చొరవతో నేడు మనందరి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈరోజు ఆ థర్మల్ పవర్ స్టేషన్‌ను పూర్తి సామర్ధ్యంతో ప్రారంభించడం దేవుడిచ్చిన అదృష్టంగా భావిస్తున్నాను.

నాణ్యమైన, నిరంతర విద్యుత్ కోసం...

రాష్ట్రంలో గృహ, వాణిజ్య, పారిశ్రామిక రంగాల వినియోగదారులందరికీ రోజంతా నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడంతో పాటు వ్యవసాయానికి తొమ్మిది గంటలపాటు ఉచిత విద్యుత్ సరఫరా చేయడం కోసం అన్ని చర్యలు తీసుకుంటున్నాం.

మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ థర్మల్ పవర్ స్టేషన్లోని ఈ ప్రాజెక్టుకు రూ.3200 కోట్లు యుద్ధప్రాతిపదికన ఖర్చు చేశాం. 3 సంవత్సరాల 4 నెలల కాలంలో ప్రాజెక్టు పూర్తి చేసి జాతికి అంకితం చేశాం.

రాష్ట్ర విద్యుత్ అవసరాలలో దాదాపు 45 శాతం కరెంటు ప్రభుత్వరంగ విద్యుత్ సంస్థలు ఉత్పత్తి చేస్తున్నాయి.

ఈరోజు జాతికి అంకితం చేసిన ఈ ప్లాంటు నుంచి రోజుకి 19 మిలియన్ యూనిట్లు విద్యుత్ ఏపీ గ్రిడ్‌కు ఇక్కడ నుంచి సరఫరా అవుతుంది. సాధారణ థర్మల్ విద్యుత్ ప్లాంటుతో పోల్చితే సూపర్ క్రిటికల్ ప్లాంటు తక్కువ బొగ్గుతో విద్యుత్ ఉత్పత్తి చేస్తుంది. దీనివల్ల వెలువడే కాలుష్యం తగ్గుతుంది.

భూములిచ్చిన రైతులకు నిండుమనస్సుతో అభివాదం...

ఒకవైపు కృష్ణపట్నం పోర్టు, మరోవైపు థర్మల్ పవర్ ప్లాంటు... ఈ రెండూ ఈప్రాంతంలో రావాలి. వీటి ద్వారా జిల్లా అభివృద్ధి చెందాలని.... ఈ ప్రాజెక్టుల కోసం భూములిచ్చిన రైతులందరికీ కూడా నిండు మనస్సుతో...శిరసు వంచి ప్రత్యేకంగా అభివాదం తెలియజేస్తున్నాను. వీళ్లందరికీ మంచి కార్యక్రమాలు చేసే దిశగా అడుగులు ముందుకు వేస్తున్నాం. ఇందులో భాగంగానే ఇదివరకే 326 కుటుంబాలకు ఉద్యోగాలు ఇవ్వడమే కాకుండా రెండో దశలో మరో 150 కుటుంబాలకు ఉద్యోగాలిచ్చే ప్రక్రియ కూడా ఈ నవంబరు పూర్తయ్యేలోగా అడుగులు వేయమని ఆదేశాలు ఇచ్చాం.

నెరవేరిన మరో ఎన్నికల హామీ....

ఇక్కడకి రావడానికి ప్రాజెక్టు ప్రారంభోత్సవం ఒక కారణం అయితే... మరో కారణం.. ఎన్నికల వేల ఆరోజు మీకు ఇచ్చిన హామీ నెరవేర్చడానికి ఇక్కడకి వచ్చాను. ఆ రోజు మీరంతా చెప్పారు. ఎన్నికలప్పుడు మాత్రమే చంద్రబాబునాయుడు గారికి మేమంతా గుర్తుకు వస్తాం. ఆయన ఐదు సంవత్సరాల పరిపాలనలో చేసిన మంచేమీ లేకపోయినా, హడావుడిగా ఎన్నికలప్పుడు ఇక్కడికి వచ్చి మమ్మల్ని అందరినీ మళ్లీ మోసం చేసే ప్రక్రియ జరుగుతుందని చెప్పారు. ఆ రోజు నేను మీ అందరికీ  నేను చూశాను.. నేను విన్నాను.. నేను ఉన్నాను అని చెప్పాను. ఆనాడు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ ఇవాళ 16,337 మత్స్యకారేతర కుటుంబాలు అందరికీ కూడా బటన్ నొక్కి నేరుగా రూ.36 కోట్లు వాళ్ల బ్యాంక్ అకౌంట్లో జమ చేసే కార్యక్రమం చేస్తున్నాం.

ఆవేళ హడావుడిగా కేవలం మోసం చేసే ఉద్దేశ్యంతో చంద్రబాబు కేవలం 3,500 మందికి అది కూడా రూ.14,000 కూడా సరిగా ఇవ్వని పరిస్థితులు. ఈ రోజు వాళ్లకి మిగతా సొమ్ము ఇవ్వడమే కాకుండా మిగిలిపోయిన ఆ 12,787 కుటుంబాలకు కూడా మంచి చేస్తూ... మొత్తం అందరికీ కూడా ఈ ప్యాకేజీ ఇస్తున్నాం.

మరో ముఖ్యవిషయం కూడా ఈ వేదిక నుంచే ప్రకటిస్తున్నాను. ఇదే నెల్లూరు జిల్లాలో పెన్నానది పై ముదివర్తి, ముదివర్తిపాలెం మధ్య సబ్‌మెర్జబుల్ కాజ్‌వే నిర్మాణం కోసం రూ.93 కోట్ల కేటాయిస్తూ.. దానికి కూడా ఇవాళ శంకుస్థాపన చేస్తున్నాం. నా సోదరుడు, శాసనసభ్యుడు నల్లపురెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి అడిగిన మీదట ఈ కాజ్‌వే నిర్మాణానికి నిర్ణయం తీసుకున్నాను. అదే విధంగా ఈ మధ్య కాలంలో నెల్లూరు బ్యారేజ్‌ను ప్రారంభించాం. దానికి కూడా నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి పేరును ఆ బ్యారేజ్‌కు ప్రకటిస్తున్నాం.

ఇంతకముందు నేను చెప్పినట్టుగా ఈ సబ్‌మెర్జబుల్ చెక్‌డ్యాం కోసం కేవలం రూ.93 కోట్లు ఖర్చవుతుంది. ఇటువంటి ప్రాజెక్టు కోసం దశాబ్దాలుగా అడుగుతున్నా పట్టించుకోని పాలకులను మనం చూశాం. ఈ ప్రాజెక్టు కట్టడం వల్ల సముద్రంలోకి పోయే వాటర్‌ను ఆపగలుగుతాం. సముద్రం నుంచి వచ్చే బ్యాక్ వాటర్‌ను ఆపగలుగుతాం. తద్వారా నాలుగు మండలాలకు నీటి సమస్యపరిష్కారం అవుతుంది. ఆ ప్రాజెక్టుకు కూడా శంకుస్థాపన చేస్తున్నాం.

కాసేపటి క్రిందట ఇక్కడే మరో ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసాం.

ఈ ప్రాంతానికి చెందిన మత్స్యకారులకు ప్రత్యేక జట్టీ ఇస్తూ.. రూ.25 కోట్లతో దానికి కూడా శంకుస్థాపన చేశాం.

ప్రతి ఒక్కరికీ మంచి చేస్తూ అడుగులు వేగంగా వేస్తున్న మనందరి ప్రభుత్వానికి, ప్రతి ఇంటికి మంచి చేయాలని తపన, తాపత్రయంతో అడుగులు వేస్తున్న మన ప్రభుత్వానికి, ప్రతి గ్రామంలో కూడా రూపురేఖలు మార్చాలని తాపత్రయంతో అడగులు వేస్తున్న మన ప్రభుత్వానికి... దేవుడి చల్లని దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలని, మీ అందరి చల్లని ఆశీస్సులు కూడా ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటూ ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నాను.

చివరిగా...

కాసేపటి క్రిందట మంత్రి కాకాణి గోవర్ధన్ మాట్లాడుతూ... ఉప్పుకాలువ, వెంకటాచలం రోడ్డు నుంచి తిరుమలమ్మపాలెం హైలెవల్ బ్రిడ్జి కోసం రూ.12 కోట్లు అడిగారు. దాన్ని మంజూరు చేస్తున్నాం. మరో హైలెవల్ బ్రిడ్జి కోసం ... నెల్లూరు నక్కలవాగు.... కృష్ణపట్నం రోడ్డు నుంచి పోటంపాడు వయా బ్రహ్మదేవం వరకు మరో రూ.10 కోట్లు అడిగారు. అది కూడా మంజూరు చేస్తున్నాను చెబుతూ... సీఎం తన ప్రసంగం ముగించారు.

--------------------------------------------------------------------------------------------------------------------------

--------------------------------------------------------------------------------

27.10.2022

నేలటూరు, ఎస్‌పీఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా

సీఎం శ్రీ వైయస్ జగన్ ఎస్‌పీఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా పర్యటన

ముత్తుకూరు మండలం నేలటూరులో ఏపీజెన్‌కో ప్రాజెక్ట్ మూడో యూనిట్ (800 మెగావాట్లు) జాతికి అంకితం చేసిన ముఖ్యమంత్రి.

ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రులు ఏమన్నారంటే...వారి మాటల్లోనే

కాకాణి గోవర్ధన్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి

అందరికీ నమస్కారం, ఈ రోజు నిజంగా ఒక చారిత్రాత్మక నేపధ్యం, థర్మల్ పవర్ స్టేషన్ మూడో యూనిట్ ఈ రోజు జాతికి అంకితం చేయడం మనమంతా గర్వించాల్సిన విషయం. అనేక సందర్భాలలో ఈ ప్రాంతానికి నాన్ ఫిషర్‌మెన్ ప్యాకేజి కోసం ప్రతి ఎన్నికలలో వాగ్దానం చేయడం, అమలుచేయకపోవడం జరిగింది. చంద్రబాబుకు ఎప్పుడూ ఒక అలవాటు ఉంది, ప్రజలకు మూడు నామాలు పెడతాడు కాబట్టి ఏదైనా మూడు విడతలు అంటారు. ఎన్నికల ముందు మూడు విడతల్లో ప్యాకేజి అని చంద్రబాబు 3,500 మంది ఎస్సీ, ఎస్టీలకు గాను వారిలో కూడా టీడీపీ వారికే ఇస్తాం, వైఎస్‌ఆర్‌సీపీ వారిని పక్కనపెట్టండి అని వారికి కూడా ఇవ్వలేదు. మేం అధికారంలోకి రాగానే మీరు ఎదురుచూస్తున్న నాన్ ఫిషర్‌మెన్ ప్యాకేజ్ తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి ఇస్తామన్నాం, కేవలం 7 పంచాయతీలు ఎంపిక చేస్తే 20 పంచాయతీలు, పోర్టుకు, థర్మల్ విద్యుత్ కేంద్రానికి భూములు ఇచ్చిన వారందరికీ ఇస్తామని చెప్పినట్లుగానే, సీఎంగారి చేతుల మీదుగా రూ. 36 కోట్ల నాన్ ఫిషర్‌మెన్ ప్యాకేజి ఇస్తున్నాం. కృష్ణపట్నం పోర్టు నిర్మాణం జరిగింది, మిని ఫిషింగ్ హార్బర్ వెళ్ళిపోతే ఈ ప్రాంత మత్స్యకారుల గురించి ఆలోచించి రూ. 25 కోట్లతో ఫిషింగ్ జెట్టీకి సీఎంగారు శంకుస్థాపన చేశారు. ఏది అడిగినా కాదనకుండా, ఏది కావాలన్నా లేదు అనని సీఎం మన రాష్ట్రానికి ఉండటం మనకు గర్వకారణం. అదే స్థానంలో శ్రీ జగన్ గారు కాకుండా మరే సీఎం ఉన్నా నాన్ ఫిషర్‌మెన్ ప్యాకేజ్ కానీ ఫిషింగ్ జెట్టీ కానీ వచ్చే పరిస్ధితి ఉండేది కాదు. చంద్రబాబు గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇక్కడికి వచ్చి నేను అధికారంలోకి వస్తే అధునాతనమైన బాంబులతో థర్మల్ విద్యుత్ కేంద్రాలు పేల్చేస్తాను, వాటి వల్ల కాలుష్యం పెరుగుతుందన్నాడు, కానీ 2014 లో అధికారంలోకి వచ్చిన తర్వాత ఇక్కడికి వస్తుంటే బాంబులతో పేల్చేయడానికి వస్తున్నాడనుకుంటే కానీ ఆయన నిసిగ్గుగా అన్నింటికీ రిబ్బన్ కత్తిరించి నేను సర్‌ప్లస్ విద్యుత్ ఇస్తున్నానని నిర్లజ్జగా ప్రకటించుకున్నాడు. వాస్తవానికి ఏ ఒక్కటి కూడా అడగాలని లేకపోయినా ఈ రోజు మాత్రం ఇది అడగకతప్పలేదు. ఇక్కడ ఉప్పుకాలవ మీద బ్రిడ్జి రూ. 12 కోట్లు అవుతుంది, అది మంజూరు చేయమని అడుగుతున్నాం, దీంతోపాటు కృష్ణపట్నం నక్కలకాలువ వాగు మీద రూ. 9.40 కోట్లు బ్రిడ్జి... రెండు కలిపి రూ. 21.40 కోట్లు మంజూరు చేయాలని కోరుతున్నాను. ఇప్పటికే గ్రామాలకు అవసరమైన అనేక నిధులు మంజూరు చేశారు. చంద్రబాబు ఏం చెప్పినా ప్రజలు నమ్మకుండా సర్వేపల్లి నియోజకవర్గ ప్రజలు మీ పక్షాన నిలబడినందుకు వారికి ధన్యవాదాలు. మా ప్రాంత ప్రజలు మీరు నిండు నూరేళ్ళు వర్ధిల్లాలని, ఆంధ్ర రాష్ట్రానికి శాశ్వత ముఖ్యమంత్రిగా ఉండాలన్న

కోరిక నెరవేరేలా ఆ భగవంతుని ఆశీస్సులు మీకు ఉండాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, విద్యుత్ శాఖ మంత్రి

అందరికీ నమస్కారం, ఈ రోజు 800 మెగావాట్ల ఉత్పత్తి సామర్థ్యం గల సూపర్ క్రిటికల్ టెక్నాలజీతో భారతదేశంలోనే మొట్టమొదటి సారి 2008లో దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారు ఫౌండేషన్ స్టోన్ వేసిన దానిని మన సీఎంగారు ప్రారంభించారు. ఈ మూడున్నర ఏళ్ళలో విద్యుత్ రంగంలో ఎన్నో మార్పులు తీసుకొచ్చారు. చంద్రబాబు పాలనలో ఏవైతే నష్టాల ఊబిలో కూరుకుపోయిన విద్యుత్ రంగాన్ని వాటన్నింటిని మార్చి ముందుకు తీసుకెళుతున్నారు. 24 గంటలు నిరంతర విద్యుత్ నాణ్యమైనది ఇవ్వడం, రైతులకు చెప్పినట్లు నిరంతరాయంగా పగటి పూట 9 గంటల విద్యుత్ ఇస్తున్నారు. నాడు చంద్రబాబు ప్రజాధనాన్ని దోపిడీ చేస్తే దానిని అరికట్టి ఆదా చేయడంతో మన ప్రభుత్వానికి కేంద్రం నుంచి అవార్డు కూడా వచ్చింది. రోజు రోజుకు పెరుగుతున్న విద్యుత్ వినియోగాన్ని బట్టి ఉత్పత్తి కూడా పెంచాలని సీఎంగారు అనేక సంస్కరణలు తీసుకొస్తున్నారు. 2018–19 లో 50 వేల మిలియన్ యూనిట్ల వినియోగం కాస్తా 2021–22 లో అది 61 వేల మిలియన్ యూనిట్లకు పెరిగింది. భారతదేశంలోనే ఒక లీడ్ రాష్ట్రంగా మన సీఎంగారు పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్ట్ ద్వారా ఉత్పత్తిని పెంచడమే కాకుండా ఉత్పత్తి ఖర్చు తగ్గేలా ప్రణాళికలు రూపొందించారు. ఇవన్నీ ఆచరణలోకి వస్తే మనం ఇతర రాష్ట్రాలకు విద్యుత్ ఇచ్చే పరిస్థితి వస్తుంది. ఈ రోజు ట్రాన్స్‌కో అభివృద్ధి కోసం దాదాపు నాలుగువేల కోట్లతో కొత్త సబ్‌స్టేషన్లు నిర్మించడం, కొత్త లైన్లు వేయడం, కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌లు ఏర్పాటుచేయడం, చెడిపోయిన ట్రాన్స్‌ఫార్మర్‌లు రిపేర్ చేయడం కోసం ఈ డబ్బు వెచ్చించి ట్రాన్స్‌కోను ముందుకు తీసుకెళుతున్నారు. చవక విద్యుత్ తీసుకొచ్చి ఆదా చేయాలనే ఉద్దేశ్యంతో ఈ మూడేళ్ళలో దాదాపు రూ. 4,925 కోట్లు ఆదా చేయడం జరిగింది. డిస్కంలు ఆదుకునేందుకు రూ. 40 వేల కోట్ల ఆర్ధిక సాయం ఈ మూడేళ్ళలో సీఎంగారు చేశారు. ప్రజలకు నాణ్యమైన విద్యుత్ ఇవ్వాలని ఈ సీఎంగారు ఆలోచన చేస్తే చంద్రబాబు మాత్రం తన హయాంలో పవర్ పర్చేజ్ అగ్రిమెంట్‌లు అడ్డగోలుగా చేసుకుని ఈ డిస్కంలకు రూ. 20 వేల కోట్లకు పైగా నష్టం వాటిల్లేలా చేశారు. ఈ రోజు జెన్‌కో ఉత్పత్తి సామర్ధ్యం 7,189 మెగావాట్లు, ధర్మల్ క్రింద 5,010 మెగావాట్లు, జలవిద్యుత్ 1,774 మెగావాట్లు, సౌర విద్యుత్ 405 మెగావాట్లు ఇలా మొత్తం మనకు అవసరమైన 45 శాతం విద్యుత్‌ను జెన్‌కో ద్వారా ఉత్పత్తి చేస్తున్నాం. ఈమూడేళ్ళలో సీఎంగారు ప్రతి నెలా కూడా విద్యుత్ శాఖపై సమీక్ష జరిపి అన్ని రకాలుగా అండదండగా ఉన్నారు. ఈ విద్యుత్ శాఖ కూడా 20 సంవత్సరాల తర్వాత ఏ విధంగా ఉండాలనే ఆలోచనతో సీఎంగారు ఉన్నారు. మనకు ఎవరూ శత్రువులు లేరు, కానీ ఒక టీవీ 5, ఏబీఎన్ ఆంధ్రజ్యోతి, ఈనాడు, వారికి తోడు దత్తపుత్రుడు కలిసి కుట్రపూరిత వ్యవహారంతో తప్పుడు సమాచారం మీకంతా టీవీల్లో చూపుతూ పత్రికల్లో రాస్తున్నారు. చంద్రబాబును సీఎం

చేయాలన్న ఆలోచనతో రామోజీరావు వయసు మీరినా కూడా అనేక అబద్ధాలతో పెద్ద పెద్ద శీర్షికలు రాస్తూ తప్పుడు సమాచారం ఇస్తున్నారు, కానీ మనం వాస్తవాలు గ్రహించాలి, మన కుటుంబాలు ఎలా ఉన్నాయి, మనకు మంచి విద్య, వైద్యం అందిందా, మనం ఈ మూడున్నర ఏళ్ళలో ఏ విధంగా అభివృద్ధి చెందామో ఆలోచించండి, మీరు ఈ పచ్చ పత్రికలు చదవద్దు, ఈ పచ్చ టీవీలు చూడద్దు, ఈ పచ్చరాతల్ని బహిష్కరించండి అని మీ అందరికీ మనవి చేస్తున్నాను. సెలవు.